LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 73 | సంచిక : 10 | 8.3.2002 | శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.3.00లు | జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

D.R. UTTHAMA ★★★ HOTEL
డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు
♦ వెజిటేరియన్ భోజనం Rs. 59/-
♦ నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
♦ ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ ఫుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టాక్స్‌లతో కలిపి).
Signature Club Members only avail 20% Discount.
Phones : 317777 - 10 Lines

# ప్రత్యూష కేసులో ప్రభుత్వ శీలానికి కళంకం!

సినీ నటి ప్రత్యూష ఆత్మహత్య చిలికి చిలికి గాలివానగా మారింది. ఈ కేసులో నిజాలు దాచి పెట్టడానికి, కేసు తీరు మార్చడానికి జరిగిన ప్రతి ప్రయత్నం బెడిసికొట్టడంతో ప్రేమ కథ కాస్తా ఒక క్రైం సినిమాకు సరిపడే కథా వస్తువుగా మారిపోయింది.

వుంటాయని; ఏదో ఉద్రేకంలో చావును కోరివుంటారని అందరూ భావించారు. కాని ప్రత్యూష శవానికి పోస్టుమార్టం జరిపిన డాక్టర్ మునుస్వామి నివేదిక బహిర్గతం కావడంతో తీగ లాగినట్లయ్యింది. ప్రత్యూష ఒంటిపై గాయాలున్నాయని, చనిపోవడానికి ముందు తారు మారు చేయడానికి అడ్డమైన త్రోవలన్నీ తొక్కడంతో ప్రజలలో అనుమాన బీజాలు పడ్డాయి. వాటిని నివృత్తి చేయడానికి బదులు మరింత గోప్యంగా వ్యవహరించి ప్రజలలో సందేహాలు పెరిగేందుకు కారకులైనారు వీరు.

వేధింపులకు గురి చేస్తున్నారు. పోస్ట్ మార్టం చేసిన సమయంలో తీసిన ఫోటోలను ఆయనకు చెప్పకుండా నెగటివ్‌లతో సహా స్వాధీనం చేసుకు కొనసాగించడంతో పాటు, అతడిని పత్రికా విలేకరులు కల్పుకోకుండా జడ్ క్యాటగిరి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కొత్త మనిషి ఎవరూ అతడు

**పోలీసులు, డాక్టర్లు కలిసి నిజాలు దాచిపెట్టేందుకు చేసిన ప్రతి ప్రయత్నం వికటించి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాయి; ఈ కేసును ఇంతగా మలుపుతిప్పిన ఆ సీనియర్ మంత్రి ఎవరో మాత్రం బయటపడలేదు!**


చెరగని చిరునవ్వుల ప్రత్యూష

ప్రత్యూష ఆత్మహత్య వార్త వచ్చిన రోజు దీని వెనుక అంతుచిక్కని ప్రశ్నలు ఇమిడి వుంటాయని ఎవరూ వూహించ లేదు. సాధారణ ప్రేమ కథలలో వలే ప్రత్యూష విషయంలోనూ కుటుంబ పెద్దల అభ్యంతరాలు వెలువడి ఆమెపై లైంగిక అత్యాచారం జరిగిందని మునుస్వామి ప్రకటించారు. ఈ నివేదిక ఆధారంగా పోలీసులు విచారణ జరిపి వుంటే ఏ పేచీ వచ్చేది కాదు. కాని ఒక ప్రక్క పోలీసులు మరొక ప్రక్క కేర్ ఆస్పత్రి నిర్వాహకులు ఈ కేసును

ఒట్టి సందేహాలే కాదు - దీని వెనుక పెద్ద కథ ఏదో వుందన్న అనుమానానికి గట్టి ఆధారం వుంది. లేకుంటే పోలీసులు అంత తాపత్రయ పడవల్సిన అవసరం లేదు. పోస్ట్‌మార్టం చేసిన డాక్టర్ మునుస్వామిని పోలీసులు

న్నారు వారు. ఆయన నివేదిక తప్పు అని ఫోరెన్సిక్ పరీక్ష కేంద్రం డాక్టర్ చేత పత్రికా ప్రకటన చేయించారు. ప్రత్యూష ప్రియుడు సిద్ధార్థరెడ్డి నిక్షేపంగా వున్నప్పటికీ అతడిని ఆస్పత్రిలో వున్న గదిలోకి మాత్రమే కాదు, ఆ అంతస్థులోకి కూడా అడుగు పెట్టడానికి లేకుండా పోలీసు పటాలాన్ని నియమించారు.

కొరవ 7వ పేజీలో

## జాతి గర్వించదగిన సోషలిస్ట్ మేధావి రఘునాధరెడ్డి!

మాజీ కేంద్ర మంత్రి, పశ్చిమ బెంగాల్ పూర్వ గవర్నర్ కె.వి.రఘు నాథరెడ్డి 4తేది మరణించారు. ఇటీవల కొంత కాలంగా అనారోగ్యంతో వుండి నారాయన. అందు కోసమే హైదరాబాద్ వదలిపెట్టి ఎక్కువ కాలం ఢిల్లీలో గడుపు తుండినారు. ఇప్పుడు ఢిల్లీలోనే చివరి శ్వాస విడిచారు.



జాతి గర్వించ దగిన మేధావులలో ఒకరు - రఘునాథరెడ్డి గారు. సోషలిజం సిద్ధాంతాన్ని సంపూర్ణంగా ఔపోసన పట్టిన వారాయన. స్వతంత్ర రాజ్యసభ సభ్యుడిగా ఢిల్లీ రాజకీయాలలోకి ప్రవేశించిన ఆయన లోని గొప్పతనాన్ని కనిపెట్టి తన మంత్రివర్గంలోకి తీసుకున్నది శ్రీమతి ఇందిరాగాంధీ. మంత్రిగా వుంటూ, కార్పొరేట్ కంపెనీల జాతీయకరణకు ఆయన సిద్ధం చేసిన ప్రతిపాదన అప్పటి పారిశ్రామికవేత్తలలో వణుకు పుట్టించింది. ఇప్పుడు టాటా వంటి కంపెనీలు కొద్ది పాటి పెట్టుబడితో బృహత్తరమైన ప్రభుత్వ రంగ సంస్థలను తమ పరం చేసుకుంటున్న తీరులో, ప్రైవేట్ కంపెనీలలో ఈక్విటీ పెట్టుబడిని మాత్రం కొనుగోలు

కొరవ 7వ పేజీలో

# ఉజ్వల జీవితానికి అర్థాంతర ముగింపు!

లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి హఠాత్తుగా మరణించారు. అనామక స్థాయి నుంచి ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతున్న ఒక ఉజ్వల జీవితానికి ఇంత అర్థాంతరంగా ముగింపు పడడం విచారకరమే కాదు, విషాదకరం కూడా.

బాలయోగి చాలా సాదాసీదా రాజకీయవాది. పెద్దగా ఆశలు, ఆరాటాలు లేని వ్యక్తి కూడా. అనుకోకుండా రాజకీయాలలోకి వచ్చారు; అనుకోకుండానే ఢిల్లీ సభకు పెద్ద అయ్యారు. ఆయన లోక్‌సభ స్పీకర్ అయినప్పుడు పెదవి విరవని వారు లేరు. పార్లమెంట్ పద్ధతుల్నూ, సాంప్రదాయాలు, నిబంధనలు ఏవీ తెలియకుండా ఆ పదవిని నిర్వహించడం అలివయ్యే పని కాదని; బాలయోగికి వున్న స్వల్ప అనుభవం అందుకు ఎంత మాత్రం సరిపోదని అందరి నిశ్చిత అభిప్రాయం. నిజానికి ఆ పదవి అయను కోరలేదు,

తాపత్రయపడలేదు. ఢిల్లీ రాజకీయ గందరగోళంలో వున్నట్లుండి వచ్చిన అవకాశాన్ని బాలయోగికి ఇచ్చాడు చంద్రబాబు. ఎక్కడో అమలాపురంలో


కోనసీమవాసుల గుండెల్లో పదిలం బాలయోగి జ్ఞాపకాలు.

విశ్రాంతి తీసుకుంటూ వుండిన వాడిని ఆఘమేఘాల మీద ఢిల్లీకి పంపి వున్నతాసనంలో అధిష్టింప చేశారు.

తనకు అంది వచ్చిన అవకాశాన్ని బాలయోగి సద్వినియోగం చేసుకున్న తీరు మాత్రం ఆదర్శప్రాయం. పదవి వున్నతికి భంగం కల్గకుండా, తన అనుభవ రాహిత్యం వల్ల ఎటువంటి సంకట పరిస్థితులు ఎదురు కాకుండా, ఎవరి చేత ఒక్క చిన్న మాట పడకుండా, అందరి చేత మంచి వాడు అన్పించుకున్నాడు బాలయోగి. అందువల్లనే ఆయన హఠాన్మరణం ఢిల్లీ నుంచి పల్లె వరకు అంత విషాదకర వాతావరణం సృష్టించింది.

ఇటు ఢిల్లీ అటు తాను పుట్టిన పల్లెలో సమంగా జనాదరణ పొందగల్గడం బాలయోగి అదృష్టం. ఒక్క పార్లమెంట్ సభ్యుడు కూడా ఆయన్ను వేలెత్తి చూపిన సాదృశ్యం లేదు. ఒరిస్సా ముఖ్యమంత్రి గిరిధర్ గొమాంగో ఓటుతో కేంద్ర ప్రభుత్వం కూలిపోయే ఉద్రిక్త సమయంలోను సంయమనం కోల్పోకుండా బాలయోగి వ్యవహరించిన తీరు

కొరవ 7వ పేజీలో

పెండ్లిపట్టు చీరల నిలయం
చందన
కంచి, ఆరణి పట్టు చీరలు, చేనేత, ఫ్యాన్సీ, సిల్క్, సింథటిక్, కాటన్ చీరలు, పంజాబీ డ్రస్సెస్, చుడీదార్స్, సూటింగ్స్ & షర్టింగ్స్, రెడీమేడ్స్, చిల్డ్రన్స్ వేర్, వేలాది రకాలు
అత్యంత తగ్గింపు ధరలకే
చందన బ్రదర్స్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూమ్
జి.టి. రోడ్, ఫోన్: 323420
నెల్లూరు
ALL BANK CARDS ACCEPTED
Raji Ads, Ph: 327721

# శుభాకాంక్షలు



ప్రజాభ్యుదయ పథంలో అలుపెరుగని బాటసారి,
రాజకీయ సమరాంగణాన అపజయమెరుగని వీరనారి,
జన సమస్యా పరిష్కారంలో విశ్రాంతి కోరని శ్రమజీవి

## శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

(వెంకటగిరి శాసనసభ్యురాలు)

జాతీయ స్థాయిలో తన సేవలకు గుర్తింపుపొంది
మార్చి 8 తేది న్యూఢిల్లీలో
2002 సంవత్సరం
**ఇందిరాగాంధీ ప్రియదర్శిని**
పురస్కారం స్వీకరించిన సందర్భంగా

**మా హృదయపూర్వక శుభాకాంక్షలు**

| | |
|---|---|
| పేరూరి నరశింహులుశెట్టి<br>మాజీ పి.సి.సి. సభ్యుడు | కొండా సత్యనారాయణ గుప్త<br>పారిశ్రామికవేత్త |
| తవ్వా రంగయ్య | యం.వి. మల్లికార్జున్<br>యూత్ కాంగ్రెస్ |

కె. బాలవీరయ్య, డి.సి.సి. మెంబరు


# సణుగుడు

* కస్తూరిదేవికి ఎండోమెంట్స్ నోటీసు.

* ఇళ్ల పన్నుల పెంపులో సహేతుకత కావాలి.

కస్తూరిదేవి విద్యాలయాన్ని హిందూ ఛారిటబుల్ ట్రస్ట్‌గా ఎండోమెంట్స్ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. తీగలాగితే డొంక కదలినట్లయ్యింది ఈ స్కూల్ పరిస్థితి. ఇరవయ్యేళ్ల క్రితం సినిమా హాళ్ల నిర్మాణానికి లీజుకు ఇచ్చిన స్కూల్ ఆస్తిని తిరిగి రాబట్టుకోవడంలో కమిటీ చూపిన నిర్లక్ష్యం ఇంత దూరానికి దారి తీసింది.

సినిమా హాళ్ల కోసం తీసుకున్న స్థలంలో కొందరు వ్యాపారులు కళ్యాణ మండప నిర్మాణం చేపట్టారు. ఇది వివాదాస్పద స్థలం అని వారికి తెలుసు. అందువల్లే అంకణం నలభైవేల వరకు విలువ వున్న దీన్ని కేవలం 10వేల రూపాయల లెక్కన కొనుగోలు చేశారు. కమిటీ పెద్దలు ఏ కొంచెం శ్రద్ధ చూపి వుండినా కళ్యాణ మండప నిర్మాణం నిల్చిపోయి వుండేది; స్థలం తిరిగి స్కూలుకు స్వాధీనం అయి వుండేది. కాని కమిటీలోని కొందరు ఆషాఢభూతులు వారితో లోపాయికార ఒప్పందం కుదుర్చుకుని, విక్రయ పత్రానికి ఆమోద ముద్ర వేశారు. ఇందుకు వారికి భారీగానే డబ్బు ముట్టిందని వదంతి.

ఈ తప్పును సరిదిద్దుకోమని కమిటీని కోరుతూ టౌన్‌లోని పలు ప్రజా సంఘాలు వుద్యమం ప్రారంభించా మెల్లమెల్లగా అన్ని రాజకీయ పార్టీలు అందులో భాగం పంచుకున్నాయి. బిజెపి, కాంగ్రెస్, సిపిఎం తదితర పార్టీల నేతలు, విద్యార్థి సంఘాలు ముందుకు వచ్చాయి. ఒక పాఠశాల సమస్యపై ఇన్ని రాజకీయ పక్షాలు, నేతలు, సామాజిక స్పృహ కల్గిన మేధావి వర్గాలు ఏకం కావడం ఇటీవలి కాలంలో అరుదైన విషయం. ఈ పరిణామాన్ని గమనించి అయినా కమిటీ తన ప్రవర్తన మార్చుకుని వుంటే బాగుండేది. కాని వారు మొండిగా ప్రవర్తించారు. ఫలితం తెగిన దాకా తాడు లాగినట్లయ్యింది.

కస్తూరిదేవి విద్యాలయ ఆస్తులు పరిరక్షణ సమితి పేరుతో ఆమంచర్ల శంకరనారాయణ, గండవరపు సేతురామిరెడ్డి, కొండా చెంచులక్ష్మి, అభ్యుదయ వేదిక దేవరాజులు, నరహరి తదితరులు ముఖ్యమంత్రిని, దేవాదాయ మంత్రిని కల్సి వినతి పత్రాలు సమర్పించారు. వాటి ఫలితమే ఎండోమెంట్ కమీషనర్ నోటీసు.

గతంలో సర్వోదయ కాలేజి కూడా కమిటీ అసమర్థ నిర్వహణ వల్ల ప్రైవేట్ యాజమాన్యం నుంచి దేవాదాయ శాఖ పెత్తనంలోకి వెళ్లింది. ఇప్పుడు కస్తూరిదేవి విద్యాలయం కూడా అదే దారిలో నడుస్తున్నది. ప్రైవేట్ విద్యాసంస్థలు ఎండోమెంట్స్ యాజమాన్యంలో సక్రమంగా నడుస్తాయా అన్నది పెద్ద ప్రశ్న. దేవాలయాలను నడపడానికి మాత్రమే అనుభవం కల్గిన ఎండోమెంట్ శాఖ అధికారులకు విద్యా సంస్థల నిర్వహణ కొంచెం కష్టమే. అయితే ఎండోమెంట్స్ ఆధీనంలో వుంటే కనీసం ఆస్తుల పరిరక్షణ అయినా జరుగుతుంది. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ఆస్తులు ఐదలీ చేసే అవకాశం లభించదు. సామాజిక సేవా సంకల్పంతో, త్యాగబుద్ధితో దాతలు ఇచ్చిన విలువైన ఆస్తులు కాపాడడం కంటె మంచి పని ఏమి వుంటుంది.

ఇప్పటికైనా కస్తూరిదేవి కమిటీ పెద్దలు తమ తప్పు తెల్సుకోగల్గితే వారికే మేలు.

***

నెల్లూరు టౌన్లో ఇళ్ల పన్నుల పెంపకంపై పెద్ద అలజడి రేగుతున్నది. కొత్త కమీషనర్ సోమిరెడ్డి పన్నులు పెంచి తీరవల్సిందేనని పట్టుదల పట్టి వున్నాడు. టౌన్ అభివృద్ధి చేయాలంటే పన్నుల రాబడి పెంచుకోవాల్సిందే కదా అన్నది ఆయన వాదన.

పన్నులు పెంచవద్దని ఎవరు చెప్పారు; కాని దేనికైనా ఒక పద్ధతి, క్రమం వుండాలి. నెల్లూరు విస్తీర్ణానికి, ఇళ్ల సంఖ్యకు తగినట్లు పన్నుల రాబడి లేదన్నది వాస్తవం. అందుకు చాలా కారణాలున్నాయి. వాటన్నిటిని విస్మరించి పన్నులు కట్టే వారిని నూటికి నూరుశాతం హెచ్చింపుతో చావబాదడం అన్యాయం.

## డోలేంద్ర

కమీషనర్ గారు చాలా పెడసరంగా సమాధానం చెప్తున్నట్లున్నాడు - పన్నుల విషయంలో ఏ ప్రశ్న వేసినా. కరెంట్ ఉద్యమం నడిచింది - ఛార్జీలు తగ్గలేదు; ఆర్టీసి టిక్కెట్లపై అలజడి రేగింది - కాని రేట్లు తగ్గలేదు; ఉద్యమాల పాటికి ఉద్యమాలు నడుస్తాయి - పన్నుల పాటికి పన్నులు పెరుగుతాయి; మీరు ఎంత రచ్చ అయినా చేయండి. నేను మాత్రం పన్నులు తగ్గించే ప్రసక్తే లేదు అని తేల్చి చెప్తున్నాడాయన.

ఒక అధికారి ప్రజా ఉద్యమాల గురించి ఇంత చులకనగా మాట్లాడడం సమంజసం కాదు. మునిసిపల్ కమీషనర్ అంటె చాలా చిన్న వుద్యోగి. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాస్వామిక వ్యవస్థ చాలా విస్తృతమైనవి. ప్రజాస్వామ్యంలో ఏ ప్రజా ఉద్యమం కూడా - దానిలో నిబద్ధత, న్యాయం వుంటే విఫలమైన సాదృశ్యం లేదు. కొమ్ములు తిరిగిన నేతలు, నియంతలు కూడా ప్రజా ఉద్యమాల ముందు తల దించుకోక తప్పలేదు. కమీషనర్ గారు నిజాయితీగా, చిత్తశుద్ధితో తన విధి నిర్వహణ చేస్తున్నారన్న మంచి పేరు వస్తున్నది. అంత మాత్రాన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడే అధికారం ఆయనకు లేదు.

నెల్లూరులో ఇళ్ల పన్నుల నిర్ణయం అవకతవకల మయం. కోటి రూపాయల విలువ చేసే ఇంటికి, రేకుల పెద్దుకు ఒకే రకమైన పన్ను వేసిన సాదృశ్యాలు

తరువాయి 7వ పేజీలో

